కేటీఆర్‌ను కలిసిన దిండిగాల

కేటీఆర్‌తో దిండిగాల రాజేందర్, నాయకులు

కేటీఆర్‌కు శుభలేఖ అందజేస్తున్న కాపు సీతాలక్ష్మి

ఇల్లెందు, నవంబర్ 6: బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను పార్టీ జిల్లా నాయకుడు దిండిగాల రాజేందర్ బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. జిల్లాలో పార్టీ నిర్మాణం, కార్యక్రమాల నిర్వహణ తదితరాంశాలను వివరించారు. నాయకులు సుదర్శనం రంగనాథ్, జెకె.శ్రీను, ఎంcw.నబీ తదితరులు పాల్గొన్నారు.

శుభలేఖ అందజేత

కొత్తగూడెం అర్బన్, నవంబర్ 6: ఈ నెల 10న తమ కుమారుడి వివాహ వేడుకలో పాల్గొనాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను, రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్రను కొత్తగూడెం మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మి-కృష్ణ దంపతులు ఆహ్వానించారు. శుభలేఖను అందజేశారు.

యూనివర్సిటీ ఆఫ్ ఎర్త్ సైన్సెస్ ఏర్పాటు చేయాలి

భద్రాద్రి కొత్తగూడెం, నవంబర్ 6 (నమస్తే తెలంగాణ): జిల్లాలో ఇప్పటికే ఉన్న కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్‌ను అప్‌గ్రేడ్ చేస్తూ యూనివర్సిటీ ఆఫ్ ఎర్త్ సైన్సెస్‌గా ఏర్పాటు చేయాలని సీఎం రేవంత్‌రెడ్డిని రాష్ట్ర వ్యవసాయ శాఖామంత్రి తుమ్మల నాగేశ్వరరావు కోరారు. తుమ్మల బుధవారం హైదరాబాద్‌లో సీఎంను కలిశారు. కొత్తగూడెంలో ఇప్పటికే అనేక కంపెనీలు ఉన్నాయని, సింగరేణి ప్రధాన కార్యాలయం కూడా ఉందని చెప్పారు. యూనివర్సిటీ ఏర్పాటుతో మరింత ప్రయోజనం ఉంటుందని వివరించారు. గ్రీన్ ఫీల్డ్ హైవే, నేషనల్ హైవేలతో రవాణా వ్యవస్థకు అనువైన ప్రాంతంగా ఉందన్నారు. ఎయిర్‌పోర్టుపై కూడా చర్చించారు. సీఎం సానుకూలంగా స్పందించారని మంత్రి తెలిపారు.

నిబంధనలు పాటిస్తే బోనస్ లభ్యం

పాల్వంచ రూరల్, నవంబర్ 6: రైతులు ప్రభుత్వ నిబంధనలను పాటిస్తే, సన్నరకం ధాన్యంపై రూ.500 బోనస్ అందుతుందని మార్క్‌ఫెడ్ డైరెక్టర్, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. పట్టణంలోని కోఆపరేటివ్ కార్యాలయంలో బుధవారం పాలకవర్గ సభ్యులు, వ్యవసాయ, రెవెన్యూ, పౌరసరఫరాల శాఖ అధికారులతో అవగాహన సమావేశం నిర్వహించారు. సన్నరకం ధాన్యానికి ప్రభుత్వ రూ.500 బోనస్ ఇస్తుందని అన్నారు. రైతులు కచ్చితంగా నిబంధనలు పాటించి, బోనస్ అందుకునేలా అన్ని శాఖల అధికారులు అవగాహన కల్పించాలని కోరారు. మండలంలోని ప్రభాత్‌నగర్, కారెగట్టు, సోములగూడెం, సంగం, పట్టణంలోని పేట చెరువులో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. సొసైటీ వైస్ చైర్మన్ కాంపెల్లి కనకేష్, సహాయ పౌర సరఫరాల శాఖ అధికారి వర్దరాజు, ఏవో శంభోశంకర్, డిప్యూటీ తహసీల్దార్ శ్రీనివాసులు, సొసైటీ డైరెక్టర్లు పాల్గొన్నారు.

పశువులను మింగుతున్న కేటీపీఎస్

16 మేకలు మృతి.. గ్రామస్తుల నిరసన

మేకలు చనిపోయిన ప్రదేశాన్ని పరిశీలిస్తున్న ఎస్సై శ్రీకాంత్

టేకులపల్లి, నవంబర్ 6: కోయగూడెం ఉపరితల గని పరిసర ప్రాంతాలకు బుధవారం మేతకు వెళ్లిన 30 మేకలలో 16 అక్కడికక్కడే మృతిచెందాయి. గ్రామస్తులు నిరసనకు దిగారు. మండలంలోని లచ్చగూడెం గ్రామస్తుడు జబ్బ వెంకటేశ్వర్లుకు 30 మేకలు ఉన్నాయి. వాటిని బుధవారం మేకల కాపరి వేప ముసలయ్య మేతకు తోలుకెళ్లాడు. రోజులాగానే కోయగూడెం ఉపరితల గని ఎల్ఎస్ఎన్ కంపెనీ కాంపౌండ్ దాటి, ఓసీ పరిసర ప్రాంతాలలో మేకలు మేత మేస్తున్నాయి. వీటిలో ఒకటొక్కటిగా మొత్తం 16 మేకలు అస్వస్థతతో మృతి చెందాయి. వీటి మృతికి కారణం తెలియలేదు. నాలుగు నెలల క్రితం కూడా ఇదే ప్రాంతంలో ఇలాగే మూడు పశువులు, నాలుగు మేకలు చనిపోయాయి. ఆనాడు, బాధితులతోపాటు కిష్టారం గ్రామస్తులు ధర్నాకు దిగారు. సింగరేణి సంస్థ నష్ట పరిహారం ఇచ్చింది. కానీ, మూగ జీవాల మృతికి కారణాన్ని మాత్రం కనుగొనలేదు. మళ్లీ ఇప్పుడు 16 మేకలు మృతిచెందాయి. ఈసారి కూడా స్థానికులు.. బేతంపూడి సొసైటీ చైర్మన్ లక్కినేని సురేందర్‌రావు, స్థానిక నాయకుడు కోరం సురేందర్ ఆధ్వర్యంలో వేర్వేరుగా ఆందోళనకు దిగారు. ఎస్సైకి వినతిపత్రం ఇచ్చారు.

సర్వే.. షురూ

చంద్రుగొండ: సర్వేను పరిశీలిస్తున్న డీపీవో చంద్రమౌళి

కొత్తగూడెం టౌన్, నవంబర్ 6: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర కుటుంబ ఇంటింటి సర్వేను కొత్తగూడెం 15వ వార్డులో కలెక్టర్ జితేష్ వి పాటిల్ బుధవారం ప్రారంభించారు. సర్వేలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఎన్యూమరేటర్లకు సూచనలు చేశారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యాచందన, కొత్తగూడెం మున్సిపల్ కమిషనర్ స్వామి పాల్గొన్నారు.

దమ్మపేట, నవంబర్ 6: మండలంలోని గుర్వాయిగూడెంలో కుటుంబ సమగ్ర సర్వేను అదనపు కలెక్టర్ వేణుగోపాల్ బుధవారం పరిశీలించారు. తహసీల్దార్ నరేష్ పాల్గొన్నారు.

ఇల్లెందు, నవంబర్ 6: ఇల్లెందులో ఇంటింటి సర్వేను ఎమ్మెల్యే కోరం కనకయ్య, మున్సిపల్ చైర్మన్ డి.వెంకటేశ్వరరావు పరిశీలించారు. మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్, మేనేజర్ అంకుషావలి, ఆర్ఐ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

చంద్రుగొండ, నవంబర్ 6: మండలంలో సర్వేను డీపీవో చంద్రమౌళి పరిశీలించారు. ఎంపీవో ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

అశ్వారావుపేట/అశ్వారావుపేట టౌన్, నవంబర్ 6: పట్టణంలోని వడ్డెర బజార్, మండలంలోని వివిధ పంచాయతీల్లో సర్వేను తహసీల్దార్ వి.కృష్ణ ప్రసాద్ పరిశీలించారు. నయాబ్ తహసీల్దార్ రామకృష్ణ, గిర్దావర్లు కృష్ణ, పద్మావతి పాల్గొన్నారు.

అన్నపురెడ్డిపల్లి, నవంబర్ 6: అన్నపురెడ్డిపల్లిలో సర్వేను తహసీల్దార్ జగదీశ్వర్‌ప్రసాద్, ఎంపీడీవో మహాలక్ష్మి పరిశీలించారు.

పాల్వంచ రూరల్, నవంబర్ 6: మండలంలోని ఉల్వనూరు, జగన్నాథపురంలలో సర్వేను ఎంపీడీవో విజయభాస్కర్ రెడ్డి, ఎంపీవో నారాయణ పరిశీలించారు. జగన్నాథపురంలో జరిగిన సర్వేలో మార్క్‌ఫెడ్ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు పాల్గొన్నారు.

టేకులపల్లి, నవంబర్ 6: మండలంలోని సులానగర్‌లో సర్వేను కొత్తగూడెం ఆర్డీవో డి.మధు పరిశీలించారు. తహసీల్దార్ నాగభవాని, ఎంపీడీవో రవీంద్రరావు, ఎంపీవో గణేష్ గాంధీ, పంచాయతీ కార్యదర్శి పవిత్ర తదితరులు పాల్గొన్నారు.

మణుగూరు టౌన్, నవంబర్ 6: కుటుంబ సమగ్ర సర్వే కార్యక్రమంలో భాగంగా ఎన్యుమరేటర్లు తమ పరిధిలోని ప్రతి ఇంటిని సర్వే చేయాలని తహసీల్దార్ రాఘవరెడ్డి, ఎంపీడీవో శ్రీనివాస్ అన్నారు. మణుగూరు రేగులబండిలో సర్వే విధానాన్ని బుధవారం వారు పరిశీలించారు. సాంఘిక ఆర్థిక సర్వే నిర్వహించి నివాసాలకు సర్వే స్టిక్కర్లు అంటిస్తున్న తీరును పరిశీలించి పలు సూచనలు చేశారు. ఎక్కడా ఎలాంటి లోపాలకు తావు లేకుండా చూడాలని కోరారు.

బూర్గంపహాడ్, నవంబర్ 6: సమగ్ర కుటుంబ సర్వేలో భాగంగా మండలంలో అధికారులు బుధవారం హౌస్ విజిటింగ్ చేపట్టారు. మండల కేంద్రంలోని బూర్గంపహాడ్, మండల పరిధిలోని మోరంపల్లిబంజర్ తదితర గ్రామాల్లో జరుగుతున్న హౌస్ విజిటింగ్ కార్యక్రమాన్ని తహసీల్దార్ ముజాహిద్, మండల ప్రత్యేకాధికారి వెంకటేశ్వర రెడ్డి, ఎంపీడీవో జమలారెడ్డి, ఎంపీవో సునీల్‌శర్మ పర్యవేక్షించారు. మండల వ్యాప్తంగా 12 మంది సూపర్‌వైజర్లు, 120 మంది ఎన్యుమరేటర్లతో హౌస్ విజిటింగ్ నిర్వహించారు. ప్రతి ఇంటికి వెళ్లి ఆ ఇళ్లకు స్టిక్కరింగ్ వేశారు. సర్వేకు ఇంటింటికి వచ్చిన సిబ్బందికి ప్రజలు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో రెవెన్యూ, మండల పరిషత్ సిబ్బందితో పాటు ప్రభుత్వ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ కన్వీనర్, కో-కన్వీనర్లు నియామకం

బీఆర్ఎస్ దుమ్ముగూడెం మండల కన్వీనర్, కోకన్వీనర్లు సునీల్‌కుమార్, పూర్ణచందర్‌రావు

బీఆర్ఎస్ దుమ్ముగూడెం మండల కన్వీనర్, కోకన్వీనర్లు కణితి రాముడు, జానీపాషా

చర్ల : తాతారావు

భద్రాచలం, నవంబర్ 6: భద్రాచలం బీఆర్ఎస్ మండల కన్వీనర్, కో-కన్వీనర్లను బుధవారం నియమిస్తూ జిల్లా అధ్యక్షుడు ఉత్తర్వులు జారీ చేశారు. భద్రాచలం బీఆర్ఎస్ మండల కన్వీనర్‌గా ఆకోజు సునీల్‌కుమార్, కో-కన్వీనర్‌గా రేపాక పూర్ణ చందర్‌రావును ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తమపై నమ్మకం ఉంచి పార్టీలో సముచిత స్థానం కల్పించినందుకు భద్రాచలంలో పార్టీ బలోపేతానికి తమవంతు కృషి చేస్తామన్నారు.

దుమ్ముగూడెం, నవంబర్ 6: దుమ్ముగూడెం బీఆర్ఎస్ మండల కన్వీనర్, కో-కన్వీనర్లను నియమిస్తూ బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, పినపాక మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. దుమ్ముగూడెం బీఆర్ఎస్ మండల కన్వీనర్‌గా కణితి రాముడు, కో-కన్వీనర్‌గా ఎండీ.జానీపాషాను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తమపై నమ్మకం ఉంచి పార్టీలో సముచిత స్థానం కల్పించినందుకు మండలంలో బీఆర్ఎస్ పార్టీ బలోపేతానికి తమవంతు కృషి చేస్తామన్నారు. తమపై నమ్మకంతో ఎన్నుకున్నందుకు జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు, డివిజన్ నాయకులు రావులపల్లి రాంప్రసాద్, మానే రామకృష్ణకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

చర్ల, నవంబర్ 6: బీఆర్ఎస్ చర్ల మండల కన్వీనర్‌గా దొడ్డి తాతారావు, కో కన్వీనర్‌గా ఐనవోలు పవన్‌కుమార్‌ను నియమిస్తూ పార్టీ జిల్లా అధ్యక్షుడు రేగా ఉత్తర్వులు జారీ చేశారు. తనమీద నమ్మకంతో నియమించినందుకు దొడ్డి తాతారావు రేగాకు కృతజ్ఞతలు తెలిపారు.

సృజనాత్మకతతో తరగతులు బోధించాలి

ఐటీడీఏ పీవో రాహుల్

విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న పీవో రాహుల్

అశ్వాపురం, నవంబర్ 6: బుధవారం మండల పరిధిలోని మిట్టగూడెం గిరిజన గురుకుల కళాశాలను ఐటీడీఏ పీవో రాహుల్ సందర్శించారు. ఈ సందర్భంగా కళాశాల పరిసరాలను పరిశీలించారు. అనంతరం విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలపై ఆరాతీసి వారితో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. అనంతరం పీవో మాట్లాడుతూ ఖాళీగా ఉన్న గెస్ట్ లెక్చరర్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని, విద్యార్థులకు సృజనాత్మకతతో తరగతులు బోధించాలని అధ్యాపకులకు సూచించారు. విద్యార్థులకు చదువుతో పాటు క్రీడల్లో తర్ఫీదు ఇవ్వాలని సూచించారు. నూతనంగా నిర్మిస్తున్న కళాశాల భవనాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో గురుకులం ఆర్‌సీవో నాగార్జునరావు, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ స్వప్న, లెక్చరర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

సెమీ స్కిల్డ్ వర్కర్లుగా గుర్తించాలి

మణుగూరు టౌన్, నవంబర్ 6: కొండాపురం బెల్టు క్లీనింగ్ కాంట్రాక్టు కార్మికులను సెమీ స్కిల్డ్ వర్కర్లుగా గుర్తించాలని ఇఫ్టూ నాయకులు కోరారు. ఈ మేరకు సీఎస్‌పీ ఇంజినీర్ నిరంజన్‌బాబును కలిసి వినతిపత్రం అందజేశారు. సంస్థ వ్యాప్తంగా పనిచేస్తున్న బెల్టు క్లీనింగ్ కాంట్రాక్టు కార్మికులను సెమీ స్కిల్డ్ వర్కర్లుగా గుర్తించాలని, బెల్టు క్లీనింగ్ కాంట్రాక్టు కార్మికులకు అన్‌స్కిల్డ్ వర్కర్లుగా పరిగణించి వేతనాలు చెల్లిస్తున్నారని, వారి శ్రమకు తగ్గ వేతనాలు ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో ఆంగోత్ మంగీలాల్, సంజీవరావు, భద్రం, కృష్ణ, నాగేష్, వెంకటేశ్వర్లు, లింగయ్య, లక్ష్మీనారాయణ, పిచ్చయ్య పాల్గొన్నారు.

భద్రాద్రిలో ఉచిత నేత్ర శస్త్రచికిత్సా శిబిరం

శిబిరంలో మాట్లాడుతున్న ఐటీడీఏ పీవో రాహుల్

భద్రాచలం, నవంబర్ 6: భద్రాచలం పట్టణంలో ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ, మారుతి నర్సింగ్ కళాశాల, లయన్స్‌క్లబ్ భద్రాచలం ఆధ్వర్యంలో ఎస్ఆర్ఐ వాసవీ అసోసియేషన్, పుష్పగిరి కంటి ఆసుపత్రి సహకారంతో బుధవారం ఉచిత నేత్ర శస్త్రచికిత్సా శిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని ఐటీడీఏ పీవో రాహుల్ ప్రారంభించారు. శిబిరానికి భద్రాచలం, పరిసర ప్రాంతాల నుంచి ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి తమ పరీక్షలు చేయించుకున్నారు. పుష్పగిరి ఆసుపత్రికి చెందిన ప్రముఖ వైద్యులు వచ్చిన వారి నేత్రాలను పరీక్షించి అవసరమైన వారికి శస్త్రచికిత్సలకు సిఫార్సు చేసి మిగిలిన వారికి మందులు పంపిణీ చేశారు. పీవో రాహుల్ మాట్లాడుతూ.. ఏజెన్సీలో నేత్ర శస్త్రచికిత్సా శిబిరం ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో సంగం వెంకటపుల్లయ్య, ఎస్ఎల్.కాంతారావు, నారాయణ, చారుగుళ్ల శ్రీనివాస్, వేముల కామేశ్వరరావు, యోగి సూర్యనారాయణ, భీమవరపు వెంకటరెడ్డి, గోళ్ల భూపతిరావు, రామలింగేశ్వరరావు, జి.రాజారెడ్డి, ఉమాశంకర్‌నాయుడు, జిందా తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాల సందర్శన

ధాన్యాన్ని పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్

దమ్మపేట రూరల్, నవంబర్ 6: ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని అదనపు కలెక్టర్ వేణుగోపాల్ కోరారు. మండలంలోని నాచారం తదితర ప్రాంతాల్లోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను బుధవారం సందర్శించారు. నిబంధనల మేరకు తేమ ఉండేలా చూడాలని రైతులతో చెప్పారు. తహసీల్దార్ నరేష్, ఏవో చంద్రశేఖర్ రెడ్డి పాల్గొన్నారు.

భద్రాద్రి రామయ్యకు నిత్యకల్యాణం

భద్రాచలం, నవంబర్ 6: భద్రాచలంలోని సీతారామచంద్రస్వామి ఆలయంలో స్వామివారి నిత్యకల్యాణాన్ని అర్చకులు బుధవారం వైభవంగా నిర్వహించారు. తెల్లవారుజామున ఆలయ తలుపులు తెరిచి స్వామివారికి సుప్రభాతం పలికి, ఆరాధన, ఆరగింపు, సేవాకాలం, నిత్యహోమాలు, నిత్యబలిహరణం తదితర పూజలను భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. నిత్యకల్యాణంలో పాల్గొన్న జంటలకు స్వామివారి ప్రసాదాలు, శేషవస్త్రాలు అందజేశారు.

రామయ్య కల్యాణమూర్తులకు ఆభరణాలు వితరణ

రామయ్య కల్యాణమూర్తులకు విజయనగరానికి చెందిన భక్తులు పెంటపాటి సత్యనారాయణమూర్తి, వెంకటరత్నశ్రీ దంపతులు రాగిపై బంగారుపూతతో ఉన్న కవచాలను స్వామివారికి సమర్పించగా వాటిని అధికారులకు వితరణగా అందజేశారు.

అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శ్రీకారం

భూమి పూజ చేస్తున్న ఎమ్మెల్యే జారే

అశ్వారావుపేట రూరల్, నవంబర్ 6: మండలంలోని అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే జారే ఆదినారాయణ బుధవారం శ్రీకారం చుట్టారు. అశ్వారావుపేట, వినాయకపురం, పాకలగూడెం, గుంటిమడుగు, నారాయణపురం, చెన్నాపురం, గోపన్నగూడెం, కావడిగుండ్ల, సూరంపేట గ్రామాల్లో అభివృద్ధి పనులకు భూమి పూజ, ప్రారంభోత్సవాలు చేశారు. అశ్వారావుపేట ప్రభుత్వ వైద్యశాల మార్చురీ భవనానికి భూమి పూజ చేశారు.

సైబర్ నేరాలపై అవగాహన

కొత్తగూడెం క్రైం, నవంబర్ 6: నానాటికీ పెరుగుతున్న సైబర్ నేరాలపై కొత్తగూడెం త్రీ టౌన్ ఇన్‌స్పెక్టర్ కాగితోజు శివప్రసాద్ బుధవారం సీనియర్ సిటిజన్స్‌కు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. సీనియర్ సిటిజన్స్‌లో అనేకమంది అవగాహనారాహిత్యంతోనే సైబర్ మోసగాళ్ల వలలో చిక్కుకుంటున్నారని అన్నారు. ప్రజలు నిత్యం అప్రమత్తంగా ఉండడం ఒక్కటే పరిష్కారమని అన్నారు. అపరిచితుల ఫోన్ కాల్స్‌కు, ఎస్ఎంఎస్‌లకు స్పందించవద్దని కోరారు. ప్రతిఒక్కరూ తమ ఇంట్లో, ఊర్లో ఉన్న సీనియర్ సిటిజన్స్‌ని ముందుగానే అప్రమత్తం చేయాలని సూచించారు. ఎవరైనా సైబర్ మోసాలబారిన పడినట్లు గుర్తిస్తే వెంటనే 1930 టోల్ ఫ్రీ నంబర్‌కు కాల్ చేసిగానీ, లేదా www.cybercrime. gov.in వెబ్‌సైట్ ద్వారాగానీ ఫిర్యాదు చేయాలని చెప్పారు.

ఆర్థిక అక్షరాస్యత సాధించాలి

ములకలపల్లి, నవంబర్ 6: మహిళలు ఆర్థిక అక్షరాస్యత సాధించాలని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా(ఎస్‌బీఐ) మేనేజర్ రవీంద్ర కోరారు. జన్ సురక్ష జీవిత బీమాపై మండలంలోని ముత్యాలంపాడు గ్రామంలో బుధవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పీఎం జీవనజ్యోతి, పీఎం సురక్ష బీమా యోజనపై బ్యాంక్ ఖాతాదారులైన మహిళలకు అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరూ తమ సంపాదనలో కొంత మొత్తాన్ని పొదుపు చేసుకోవాలని, తప్పనిసరిగా బీమా తీసుకోవాలని అన్నారు. ఆర్‌బీఐ కౌన్సిలర్ నవీన్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

అమరవీరుల సంస్మరణ సభ

ములకలపల్లి, నవంబర్ 6: మండలంలోని పాతగుండాలపాడు పంచాయతీ పగడాల నగర్ గ్రామంలో సీపీఐ-ఎంఎల్(మాస్ లైన్) అమరవీరుల సంస్మరణ సభను జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు నూపా భాస్కర్ బుధవారం నిర్వహించారు. ముందుగా జెండా ఆవిష్కరించారు. నాయకులు పొడియం వీరస్వామి, కల్లూరి కిషోర్, నిమ్మల రాంబాబు, కొర్సా రామకృష్ణ, సరోజిని, పుష్పాల నాగేశ్వరరావు పాల్గొన్నారు.

అశ్వారావుపేట రూరల్, నవంబర్ 6: మండలంలోని కోయరంగాపురంలో బుధవారం సీపీఐ-ఎంఎల్(మాస్ లైన్) అమరవీరుల సంస్మరణ సభ కంగాల శంకర్ అధ్యక్షతన జరిగింది. గోకినపల్లి ప్రభాకర్, వాసం బుచ్చిరాజు, బాడిస లక్ష్మణరావు, గంగాల వెంకటేష్, పిట్టల వెంకయ్య, కుంజా వెంకటేష్ పాల్గొన్నారు.

అంతర్ రాష్ట్ర దొంగ అరెస్ట్

పాల్వంచ, నవంబర్ 6: అంతర్ రాష్ట్ర దొంగను పోలీసులు పట్టుకున్నారు. సీఐ వినయ్‌కుమార్ తెలిపిన వివరాలు.. పాల్వంచ పట్టణ పోలీసులు, సీసీఎస్ పోలీసులు సంయుక్తంగా మంగళవారం నవభారత్ ఏరియా జగ్గుతండా క్రాస్‌రోడ్ వద్ద వాహనాల తనిఖీ చేపట్టారు. అంతర్ రాష్ట్ర దొంగగా పోలీసుల రికార్డులకెక్కిన మహబూబాబాద్ జిల్లా కురవి మండలం బలపాల లింగయ్యతండాకు చెందిన మాలోత్ రూప్‌లాల్ పట్టుబడ్డాడు. ఇతడు ప్రస్తుతం రాందాస్‌తండా హౌసింగ్ బోర్డులో ఉంటున్నాడు. ఈ ఏడాది ఆగస్టులో సీతారాంపట్నం ఏరియాలో ఒక ఇంటి తాళం పగలగొట్టి బంగారు ఆభరణాలు దొంగతనం చేశాడు. వివిధ చోరీల కేసుల్లో నిందితుడిగా ఉన్నాడు. ఇతని నుంచి 8తులాల బంగారు నగలు, రెండు బైక్‌లను పోలీసులు స్వాధీనపర్చుకున్నారు. అతడిని జ్యుడీషియల్ రిమాండ్ నిమిత్తం కోర్టులో హాజరుపరిచారు.

మండలానికి చేరిన ఉపాధి హామీ ఆడిట్ బృందం

దుమ్ముగూడెం, నవంబర్ 6: 2023 ఏప్రిల్ 1 నుంచి 2024 మార్చి వరకు ఉపాధి హామీ పథకంలో జరిగిన పనులకు సంబంధించి రికార్డులు పరిశీలించేందుకు ఆడిట్ బృందం బుధవారం మండల పరిషత్ కార్యాలయానికి చేరుకుంది. ఈ సందర్భంగా ఆడిట్ బృందం సభ్యులు ఉపాధి హామీ పనులకు సంబంధించిన రికార్డులను క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు. మండలంలో 800 ఉపాధిహామీ పథకం పనులకు సంబంధించి రూ.8.22 కోట్లతో పనులు చేసినట్లు గుర్తించారు. ఈ పనులను ఆడిట్ బృందం సభ్యులు 15రోజుల పాటు పరిశీలించనున్నట్లు బృందం ప్రతినిధి తెలిపారు.

అథ్లెటిక్స్‌లో శ్రీవిద్యకు గోల్డ్ మెడల్

చర్ల, నవంబర్ 6: ఇటీవల హైదరాబాద్‌లో జరిగిన ఆలిండియా అథ్లెటిక్స్ జూనియర్ విభాగంలో మడకం శ్రీవిద్య బంగారు పతకం సాధించిన సందర్భంగా సీడీపీవో చైతన్య, సిబ్బంది బుధవారం సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మారుమూల గ్రామం గోరుకొండలోని అంగన్‌వాడీ కేంద్రంలో టీచర్‌గా పనిచేస్తున్న మడకం అన్నపూర్ణ కూతురు శ్రీవిద్య జాతీయస్థాయి అథ్లెటిక్స్ జూనియర్ విభాగంలో బంగారు పథకం సాధించడం గర్వకారణమని అన్నారు. శ్రీవిద్య ప్రస్తుతం చర్ల ప్రభుత్వ కాలేజీలో ఇంటర్ ప్రథమ సంవత్సరం చదువుతుంది.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ Classifieds

WANTED HELPERS
★హైదరాబాద్ నందు 5 స్టార్ హోటల్‌లో పని చేయుటకు "హెల్పర్లు" కావలెను. 12 గంటల డ్యూటీ, 18,000/- జీతం, రూమ్+ఫుడ్ ఫ్రీ. వయస్సు: 18-30 సం॥లు. No Consultency, Direct Job. Contact: 9885283513.
NT-335863_All

PLOT FOR SALE
★గజం: 2,500/- నార్కెట్‌పల్లి దగ్గర గేటెడ్ కమ్యూనిటీ వెంచర్‌లో స్విమ్మింగ్ పూల్, కాటేజీ, 30 పండ్ల మొక్కలు, 30 ఎర్రచందనం మొక్కలతో 5 & 10 గుంటల ప్లాట్స్ అమ్మబడును. దసరా ఆఫర్ 10 గ్రా. గోల్డ్ కలదు. 7569587521.
NT-338783

CHANGE OF NAME
★I, AFREEN KHANAM (Old Name) W/o. ABDUL HAMEED KHAN, R/o. H.No: 2-1-260, STREET: DUBBA WADA, Mandal: METPALLY-505325, District Jagtial, Telangana, Have changed my name as AFREEN NAAZ.
NTK-325733

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
నమస్తే తెలంగాణ దినపత్రికలో
చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో
ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు
సెల్ : 9182777073
నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల
ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు
సెల్ : 9182777616

నేడు రామాలయం హుండీల లెక్కింపు

భద్రాచలం, నవంబర్ 6: భద్రాచలం సీతారామచంద్రస్వామి దేవస్థానంలో ఆలయ హుండీలను గురువారం లెక్కించనున్నట్లు ఆలయ ఈవో ఎల్.రమాదేవి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 8 గంటలకు హుండీలు తెరిచే కార్యక్రమంలో ఆలయ అర్చకులు, ఉద్యోగులు, సిబ్బంది పాల్గొంటారని ఆమె పేర్కొన్నారు.

బాధిత కుటుంబానికి సాయం

అశ్వారావుపేట రూరల్, నవంబర్ 6: మండలంలోని మొద్దులగూడెం గ్రామస్తుడు కాకా వీరయ్య ఇల్లు రెండు రోజుల క్రితం విద్యుత్ షార్ట్ షర్క్యూట్‌తో దగ్ధమైంది. ఆ కుటుంబానికి బీఆర్ఎస్ మండల నాయకుడు బిర్రం వెంకటేశ్వరరావు బుధవారం నిత్యావసర సరుకులు, దుప్పట్లు, దస్తులు అందజేశారు.

ఇసుక ట్రాక్టర్ పట్టివేత

అశ్వారావుపేట, నవంబర్ 6: మండలంలోని అనంతారం వాగు నుంచి ఇసుకను బుధవారం అక్రమంగా తరలిస్తున్న ట్రాక్టర్‌ను వాగొడ్డుగూడెం సమీపంలో గిర్దావర్ కృష్ణ పట్టుకుని తహసీల్ కార్యాలయానికి తరలించారు. దీనిని తహసీల్దార్ పి.కృష్ణ ప్రసాద్ సీజ్ చేశారు.

పాల్వంచ మండలంలో ఇసుక ట్రాక్టర్..

పాల్వంచ రూరల్, నవంబర్ 6: ఇసుకను అక్రమంగా రవాణా చేస్తున్న ట్రాక్టర్‌ను రూరల్ ఎస్సై సురేష్ బుధవారం మండలంలోని కేశవాపురం వద్ద పట్టుకున్నారు. కిన్నెరసాని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. దాని యజమాని భూక్యా ప్రసాద్, డ్రైవర్ అజ్మీర సురేష్‌లపై కేసు నమోదు చేశారు.

గిరిజనుల నిరాహార దీక్ష

పాల్వంచ, నవంబర్ 6: కేటీపీఎస్ కాలుష్య గ్రామాలకు చెందిన గిరిజన కాంట్రాక్టర్లకే యాష్ పాండ్ బూడిద సేల్ ఆర్డర్స్ ఇవ్వాలని కోరుతూ బుధవారం కేటీపీఎస్ అంబేద్కర్ సెంటర్‌లో గిరిజనులు నిరాహార దీక్ష చేపట్టారు. భూక్యా చందర్, చందునాయక్, చందర్‌లాల్, భట్టు రవి, పాషా, కృష్ణ, వీరన్న, వేణు, జవహర్, అశోక్, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

పోడు రైతుల ధర్నా

చంద్రుగొండ, నవంబర్ 6: పోడు భూముల్లో విద్యుత్ లైన్‌కు అనుమతి ఇవ్వాలన్న డిమాండుతో మండలంలోని వెంకటాపురం గ్రామ పోడు రైతులు బుధవారం చంద్రుగొండలోని అటవీశాఖ రేంజ్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. పోడు భూముల్లో కరెంటు లైన్‌కు అనుమతులు ఇవ్వరని రేంజర్ ఎల్లయ్య స్పష్టం చేయడంతో పోడు రైతులు నిరాశగా వెనుదిరిగారు.

పాముకాటుకు కోళ్లు మృతి

చుంచుపల్లి, నవంబర్ 6: మండలంలోని నందాతండా పంచాయతీ బృందావన్ కాలనీకి చెందిన ఓ వ్యక్తి జాతి కోళ్లను పెంచుతున్నాడు. రాత్రి వేళ వాటి గూటిలోకి పాము దూరి, మూడు కోళ్లను కాటు వేసింది. కొన్ని కోడిగుడ్లను తినేసింది.

జాతీయ స్థాయి కబడ్డీకి గురుకులం విద్యార్థిని

ములకలపల్లి, నవంబర్ 6: మండలంలోని గురుకుల పాఠశాల పదోతరగతి విద్యార్థిని గొడ్ల మైత్రీ, ఇటీవల జరిగిన రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీల్లో చక్కటి ప్రతిభ ప్రదర్శించింది. ఈ నెల 16 నుంచి 20వ తేదీ వరకు మధ్యప్రదేశ్‌లో జరగనున్న జాతీయ స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైంది. ఆమెను ప్రిన్సిపాల్ సునీత, పీఈటీ సుజాత, పీడీ సారిక అభినందించారు.

రేపు ఇల్లెందు ఎక్సైజ్ కార్యాలయం ముట్టడి

టేకులపల్లి, నవంబర్ 6: ఈ నెల 8వ తేదీన ఇల్లెందు ఎక్సైజ్ కార్యాలయాన్ని ముట్టడించనున్నట్లు సేవాలాల్ సేన జిల్లా అధ్యక్షుడు ధారావత్ సురేష్ చెప్పారు. దీనిని సేన శ్రేణులు జయప్రదం చేయాలని కోరారు. ఆయన బుధవారం స్థానిక సేవాలాల్ గుడి వద్ద సమావేశంలో మాట్లాడారు. ఇల్లెందు పట్టణంతోపాటు టేకులపల్లి, గుండాల మండలాల్లో ఎంఆర్‌పీకే మద్యం విక్రయించాలని, బెల్టు షాపులపై చర్యలు తీసుకోవాలని ఇల్లెందు ఎక్సైజ్ సీఐకి గతంలోనే వినతిపత్రం ఇచ్చినా స్పందన లేదని విమర్శించారు. ఈ నేపథ్యంలోనే ఇల్లెందు ఎక్సైజ్ కార్యాలయాన్ని ముట్టడించాలని నిర్ణయించినట్లు చెప్పారు. నాయకులు లావుడ్యా వెంకటేష్, బానోత్ నాగరాజు, సురేష్, లాలు, శేఖర్ పాల్గొన్నారు.

ఆదివాసీ నాయకుల దీక్ష

దమ్మపేట, నవంబర్ 6: దమ్మపేట మండలంలోని ప్రభుత్వ భూములను కబ్జా నుంచి విముక్తం చేసి, పేదలకు పంచాలన్న డిమాడుతో అక్కడి ఆదివాసీ నాయకులు దీక్ష చేస్తున్నారు. వీరికి ఆధార్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కంటే కేశవ్ గౌడ్ బుధవారం సంఘీభావం తెలిపారు. వాడే వీరాస్వామి, పంబల్ల రవి, బండారు సూర్యనారాయణ, కాంతారావు, శివకుమార్, నాగేందర్ పాల్గొన్నారు.

యువతి అదృశ్యంపై కేసు నమోదు

బూర్గంపహాడ్, నవంబర్ 6: యువతి అదృశ్యంపై బూర్గంపహాడ్ పోలీసులు బుధవారం కేసు నమోదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మండల పరిధిలోని టేకులచెరువు గ్రామానికి చెందిన యువతి ఈ నెల 3న లక్ష్మీపురం వెళ్తానని చెప్పి ఇంట్లో నుంచి బయటకు వెళ్లి తిరిగి రాలేదు. కుటుంబసభ్యులు అంతటా గాలించినా యువతి ఆచూకీ లభ్యం కాలేదు. బుధవారం కుటుంబసభ్యులు పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేయగా ఎస్సై రాజేష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

బైక్‌పై నుంచి పడి మహిళ మృతి

దుమ్ముగూడెం, నవంబర్ 6: ద్విచక్రవాహనంపై నుంచి జారిపడి ఓ మహిళ మృతిచెందిన ఘటన మండల పరిధిలోని ఆర్లగూడెం శివారులో బుధవారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. దుమ్ముగూడెం గ్రామానికి చెందిన కొప్పిలి రాజేశ్వరి(30) చేపలు అమ్మేందుకు టీవీఎస్ మోపెడ్‌పై వెళ్తుండగా ఆర్లగూడెం గ్రామ శివారుకు రాగానే ప్రమాదవశాత్తు వాహనం అదుపుతప్పి ఆమె కిందపడింది. ఈ ప్రమాదంలో ఆమె తలకు బలమైన గాయాలు కావడంతో 108 వాహనంలో భద్రాచలం ఏరియా ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతిచెందింది. మృతురాలికి భర్త, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.